## మెరుగైన సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 03 జులై, 2024 | పేజీలు : 7


# ప్రజాపాలనలో ప్రతి సమస్యకు ప్రభుత్వం పరిష్కారం



మంత్రి సీతక్క

**ప్రజాపక్షం/డిండి :** ప్రజాపాలనలో ప్రతి సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వెళ్తున్న సీతక్కకు డిండి మండల కేంద్రంలో డిండి కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వర్గీయ రాజీవ్‌గాంధీ విగ్రహానికి అచ్చంపేట ఎంఎల్‌ఎ వంశీకృష్ణతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, నాయకులు అబ్దుల్ ఖాదర్, వెంకటేష్, భీముడు, శ్రీనివాస్, మల్లేష్, ఉమర్, ఖయ్యూమ్, వేణు, గోపాల్, ఈశ్వర్, సురేష్, శ్రీను, అజయ్, శ్రీకాంత్, రహీం, బాబా, షబ్బీర్, యాసిన్, సాయిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిండి మండల గ్రామ పంచాయతీ కార్మికులు, జాతీయ ఉపాధి హామీ ఉద్యోగులు మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు.

# అద్దె భవనం-అవస్థలకు నిలయం



### ఎస్సీ బాలికల వసతి గృహం-అద్దె భవనంలో వసతులు కరువు

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు

### నూతన భవనాన్ని మంజూరు చేయాలని వేడుకోలు

**ప్రజాపక్షం/రామన్నపేట:** పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థులు ఆర్థిక వెనుక బాటు కారణంగా విద్యకు దూరం కాకూడదనే ఉన్నత ఆలోచనతో రూపొందించిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన సాంఘీక సంక్షేమ వసతి గృహాలు సంక్షేమానికి దూరమై సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. స్వరాష్ట్రంలోనైనా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి గృహం లభిస్తుందని ఆశించినప్పటికీ గత ప్రభుత్వంలో ఆ ఆశలు అడియాశలుగా మారా యి. హాస్టళ్లలో మౌలిక వసతులు కరువై వి ద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా పట్టించుకోని వసతి గృహాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

రామన్నపేట ఎస్సీ బాలికల వసతి గృహం శిథిలావస్థలకు చేరుకోవడంతో అప్పటి కలెక్టర్ ఆదేశానుసారం నవంబర్ 1, 2019న అద్దె భవనంలోకి వసతి గృహాన్ని మార్చడం జరిగింది. అయితే శిథిలావస్థలో ఉన్న వసతి గృహ భవనానికి రూ.40లక్షలు మంజూరు కాగా భవనాన్ని పరిశీలించిన సంబంధిత ఇంజనీర్ అధికారులు హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని నూతన భవనాన్ని నిర్మించడానికి రూ.2కోట్ల నివేధికను ప్రభుత్వానికి పంపించారు. అయితే అప్పటి నుంచి నిధు లు మంజూరు కాకపోవడంతో నూతన భవ న నిర్మాణానికి ముహూర్తం కుదరడం లేదు.

### అద్దె భవనంలో అరకొర వసతులు

అద్దె భవనంలో అరకొర వసతుల నడుమ ఎస్సీ బాలికల విద్యార్థినిలు తమ విద్యను కొనసాగిస్తున్నారు. వసతి గృహం అధ్వాన్నంగా ఉండడంతో వసతి గృహంలోకి తరుచు విష పురుగులు వస్తుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. అసలే ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో అరకొర వసతుల నడుమ విద్యార్థినిలు వసతి గృహంలో మరింత దుర్భరంగా గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వసతి గృహం అపరిశుభ్రంగా ఉంటుండడంతో విద్యార్థినిలకు సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం కూడా లేకపోలేదు. గత ప్రభుత్వంలో వసతి గృహం నిరాధారణకు గురికావడంతో శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన స్పందించి నూతన వసతి గృహానికి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని విద్యార్థినిలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

### నూతన ఎస్సీ బాలికల భవనాన్ని నిర్మించాలి : డి.రాజాలు (ఎస్సీ బాలికల వసతి గృహ వార్డెన్)



గతంలో ఎస్సీ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో 2019లో అద్దె భవనంలోకి మార్చడం జరిగింది. ప్రస్తుతం ఉంటున్న అద్దె భవనంలో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వసతిగృహంలో విష పురుగులు వస్తుండడంతో విద్యార్థినిల భయాందోళనలకు గురవుతున్నారు. విద్యార్థినిల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం నూతన వసతి గృహానికి నిధులు విడుదల చేసి నిర్మించాలి.

### విద్యార్థినిల ఇబ్బందులు తొలగించాలి : ఉట్కూరి నరసింహా (సిపిఐ మండల కార్యదర్శి)



అద్దె భవనంలో అరకొర వసతుల నడుమ ఎస్సీ బాలికల విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంక్షేమ వసతి గృహాలను గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం. పేద విద్యార్థినిలు చదువుకునే వసతి గృహాలపై గత ప్రభుత్వం పట్టించుకోలేదు. విద్యార్థినిలు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నా కనీసం అధికారులు కన్నెత్తి చూడడం లేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే నూతన భవనానికి రూ.2కోట్లు విడుదల చేసి భవనాన్ని ప్రారంభించి విద్యార్థినిల ఇబ్బందులు తొలగించాలి.

# అధికారులు పాలనపై దృష్టి సారించాలి

### ఎంఎల్‌ఎ బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ :** గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమయం ముగిస్తున్న కారణంగా అధికారులు పాలనపై దృష్టి సారించాలని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలు నాయక్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జాన్ యాదవ్ సమక్షంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంఎల్‌ఎ బాలునాయక్ హాజరై మాట్లాడుతూ విద్యా, వైద్యం, ఎలక్ట్రిక్, సాగునీరుపై అధికారులు ప్రత్యేక దృష్ట సారించాలని గ్రామాల్లో పారదర్శక పాలనకోసం మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాల్లో సైతం ప్రజావాణి జరగనుందని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధుల స్థానంలో అధికారులే బాధ్యత వహించాలని గ్రామాల్లో ప్రతి అధికారి ప్రజావాణిలో పాల్గొనాలని సూచించారు. ప్రతి సోమవారం నియోజకవర్గంలోని ఏదో ఒక మండలంలో, గ్రామ ప్రజావాణిలో సైతం పాల్గొననున్నట్లు ఎంఎల్‌ఎ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే అధికారులకు పూర్తి సహకారం అందిస్తా మని, అధికారులు పనిచేస్తేనే ప్రభుత్వానికి పేరు వస్తుందని గుర్తుచేశారు. అనంతరం ఎంపిటిసిల పదవికాలం 04న ముగుస్తుండడంతో ఎంపిపి జాన్‌యాదవ్, జెడ్పీటిసి అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి సుభాష్‌గౌడ్‌లతో పాటు సభ్యులను ఎంఎల్‌ఎ బాలునాయక్ శాలువా పూలమాల వేసి మెమోంటోతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



రాబోయే ఎన్నికల్లో గెలుపొంది ప్రజా ప్రతినిధులుగా మళ్ళీ సభకు రావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపిపి జాన్‌యాదవ్, జెడ్పీటిసి అరుణసురేష్, మాజీ ఎంపిపి పల్లా నర్సింహారెడ్డి, ఎంపిడివో సుదర్శన్‌రెడ్డి, తహశీల్దార్ సంతోష్‌కిరణ్, వైస్ ఎంపిపి సుభాష్, వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, దేవేందర్, వెంకటయ్య, కృష్ణయ్య, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరిలేని వ్యాపకం..!



వివరాలు మెయిన్‌లో...

సం''పూర్ణ దోపకం...

మారని పోలీసు తీరు

అధికారులు పలు మార్లు మందలించి చర్యలు

# రైతు భరోసాపై రైతులు సలహాలు, సూచనలు ఇవ్వాలి

## జిల్లా సహకార అధికారి పద్మ



**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసాపై రైతులు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా సహకార అధికారి పద్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడ్వాయి సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మహాజన సభ సమావేశం చైర్మన్ తొగరు సీతరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు రైతులకే వదిలేసిందని, రైతు బంధును రైతు భరోసాగా మార్చిందని, లోపాలు, సవరణలు,కొత్త పద్ధతులు పథకం లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై రైతుల సూచనలు, సలహాలు సేకరిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రాళ్లు, రప్పలు, గుట్టలు, వెంచర్లు, ఇళ్ల స్థలాలు, సాగులో లేని భూములకు రైతు భరోసా ఇవ్వవద్దని, ఐదు ఎకరాలు ఉన్న వారికే వర్తింపచేయాలని, కౌలు రైతులకు తప్పని సరిగా రైతు భరోసా ఇవ్వాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ తొగరు సీతరాములు, డైరెక్టర్లు గట్టు ఉపేందర్‌రావు, సుంకరి పిచ్చయ్య, మారం వెంకటరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సైదమ్మ, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మాజీ జడ్పిటిసి కోలా ఉపేందర్‌రావు, రైతుసంఘం నాయకులు బుర్రి శ్రీరాములు, వేనేపల్లి వీరబాబు,లక్యానాయక్, కౌలు రైతు సంఘం నాయకులు ఎస్‌కె సైదా, వీరబోయిన వెంకన్న, సిఇవో నాగేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు రమణమృతి బాధాకరం



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** సీనియర్ జర్నలిస్టు మాదుగుల రమణ మృతి చెందడం బాదాకరమని పూర్వ ప్రభుత్వ న్యాయవాది, సీనియర్ అడ్వకేట్ తల్లమల్ల హసేన్ అన్నారు. మంగళవారం మండలంలోని కెటి అన్నారం గ్రామంలో రమణ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి దినపత్రికలో సూర్యాపేట విలేకరిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన ఎంతో నిబద్ధతతో పని చేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ జర్నలిస్టు బొల్లెద్దు వెంకటరత్నం, వల్లమల్ల ప్రకాష్, కట్టరాజు, పెరుమాళ్ళ నాగయ్య, వల్లమల్ల నారాయణ ఉన్నారు.

# పెండింగ్ కేసులు లేకుండా పరిష్కరించాలి

## జిల్లా ఎస్‌పి సన్‌ప్రీత్‌సింగ్



**ప్రజాపక్షం/కోదాడ :** కేసులు పెండింగ్‌లో లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని రూరల్ పోలీస్టేషన్‌ను ఆ యన ఆకస్మికంగా తనిఖీచేసి స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సరిహద్దు రాష్ట్రం నుండి గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా జరగకుండా చూడాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డియస్పీ శ్రీధర్‌రెడ్డి,పట్టణ సిఐ రాము,రూరల్ సిఐ రజితరెడ్డి,మునగాల సిఐ రామకృష్ణారెడ్డి,రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి,ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి




**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ నిర్లక్ష్యం మూలంగా పాఠశాలలు ప్రారంభమై 20 రోజులవుతున్నా నేటికి పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం దారుణమని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శివ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ మండల కమిటి ఆధ్వర్యంలో డిప్యూటి తహసిల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందించే సన్నబియ్యం నాణ్యత కలిగిన బియ్యం ఇవ్వకపోవడంతో భోజనం రుచిగా ఉండటంలేదని అన్నారు. విద్యార్థులకు కనీస వసతులైన బాత్‌రూం సౌకర్యం, మంచినీరు, తరగతి గదుల్లో కూర్చోవడానికి కూర్చీలు, ఫ్యాన్లు, లైట్లు, ఆట వస్తువులతో మౌళిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎ. శివ, ముస్తాఫా, వెంకి, చందు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** సిఎం సహాయనిధి పేదలకు వర మని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ అన్నారు. మంగళవారం మండంలోని బూరుగడ్డలో సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.35వేల చెక్కును లబ్ధిదారుడికి అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ సహకారంతో బాధితులకు సిఎం సహాయం అందింది అన్నారు.నియోజకవర్గంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు మంత్రి ఉత్తమ్ కృషితో జరగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు యరగాని భిక్షం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని సైదులు,మాచవరం గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం నాగయ్య,కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి యరగాని గోపి,సోమగాని నాగేశ్వరరావు,కస్తాల నాగరాజు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసేందుకే పదవి

## ఎంపిపి శ్రీనివాస్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్-రూరల్ :** ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులకు ప్రజాసేవ చేసేందుకు పదవి ఉపయోగపడుతుందని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్ పదవీ కాలం ముగియబోతున్న సందర్భంగా ఎంపిడివో, వివిధ పార్టీల నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సామాన్యమైన కుటుంబంలో పుట్టిన తాను రాజకీయాల్లోకి వచ్చి ప్రజామద్దతుతో రాజకీయ పదవులు చేపట్టిన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రజాక్షేత్రంలో మరింత చురుకుగా వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృ షి చేస్తానన్నారు. తన పదవీ కాలంలో సహకరించిన ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు,రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడివో లావణ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు దేవరం మల్లీశ్వరీ,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉద్యోగుల,రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసిన వారికే గుర్తింపు : జెడ్‌పిటిసి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:**అంకితభావంతో రాజకీయాల్లో పనిచేసిన వారికి ప్రజల్లో నిజమైన గుర్తింపు లభిస్తుందని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు.మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా అధికారులు,రాజకీయ నాయకులు శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఐదు సంవత్సరాలు కష్టించి పనిచేశానని దానిలో నిజమైన సంతృప్తి లభించిందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు అందించేందుకు విశేషంగా కృషి చేశానన్నారు. తన పదవీకాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# చదువుల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి



**ప్రజాపక్షం/కోదాడ :** ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు చదువుల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని కోదాడ ఆర్టీసీ డిపో మేనేజర్ డి.శ్రీహర్ష అన్నారు. మంగళవారం ఆర్టీసీ డిపోలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలను ఘనంగా అభినందించి మాట్లాడారు.ఆర్టీసీ సంస్థలో పనిచేసే ఉద్యోగులంతా ఒక కుటుంబం అన్నారు.చదువుల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడం ఆర్టీసీ సంస్థ బాధ్యతన్నారు. ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన ముఖేష్‌కుమార్, తేజ శ్రీ, లావణ్య, వినయ్‌కృష్ణలతో పాటు లక్ష్య లక్ష్యం కార్యక్రమంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభకనబరిచిన ఎం.సాహితి, షేక్ అప్స, సాత్విక్‌రెడ్డిలను పూలమాలలు,శాలువాలతో అభినందించారు. ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ




**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో రైతు భరోసా పథకంపై ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని గ్రామాల రైతుల నుండి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.పిఏసిఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌గౌడ్,సహకార సీనియర్ ఇన్స్‌పెక్టర్ బడేసాబ్ రైతుల నుండి సేకరించిన అభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వారు తెలిపారు.ఈ ప్రాంత రైతులు ఎక్కువ మంది పది ఎకరాల వరకు రైతులు రైతుభరోసా ఇవ్వాలని, వరిపంటకు ఇస్తున్నట్లు ఈ ప్రాంతంలో పండే పత్తి,మిర్చి పంటలకు కూడా మద్దతు ధరతో బోనస్ ఇవ్వాని ఎక్కువ మంది రైతులు తమ అభిప్రాయాన్ని చెప్పడటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ నరాల కొండారెడ్డి,ఎంపిటిసి సంధ్యశేషు,డైరక్టర్లు మెట్టు నారాయణమ్మ,మధిర కొండారెడ్డి,పోటు మల్లయ్య,అమరారపు కృష్ణమ్మ, కొర్ర హట్య, ఏఈవో రియాజ్,సెక్రటరి పసుపులేటి రమేష్,విజయ్,అశోక్,రైతులు పాల్గొన్నారు.

# రైతుభరోసాపై నేడు రైతులతో సమావేశం

**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో రైతుభరోసాపై బుధవారం రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు ఎన్ని ఎకరాలకు వరకు ఇస్తే రైతులకు లబ్ధి చేకూరుతుంది, ఎవరికి ఇవ్వాలి ఎంతమే ఇవ్వాలనే అంశాలపై ఈ సమావేశంలో రైతుల నుండి అభిప్రాయాలను సేకరించనున్నట్లు ఆయన తెలిపారు.సమావేశానికి సంఘంలో ఉన్న సభ్యులతో పాటు రైతులు హజరు కావాలన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది కొరతను భర్తీ చేయాలి

**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి:** నిరుపేదలకు ప్రాథమికంగా వైద్యం అందించే పిహెచ్‌సిలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని అవసరమైన సిబ్బందిని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం నార్కట్‌పల్లి,కట్టంగూరు పిహెచ్‌సిలను ఐద్వా ఆధ్వర్యంలో సర్వే చేశారు.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పిహెచ్‌సిలకు మెయింటెనెన్స్ నిధులు రాకపోవడంతో కనీస సౌకర్యాలు కరువైనాయని,కనీసం స్వీపర్ కూడా లేరని ఆమె తెలిపారు. రాత్రి వాచ్‌మెన్లు అసలే లేరన్నారు.అవసరమైన అన్ని రకాల మందులు



సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సమయపాలన పాటించి డాక్టర్లు నర్సులు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ప్రభుత్వం పిహెచ్‌సిలను బలోపేతం చేస్తూ సబ్ సెంటర్లు నర్సులు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్యం అందించాలన్నారు . జిల్లావ్యాప్తంగా సెకండ్ ఏఎన్‌ఎం ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీ ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని తెలియజేశారు. నార్కట్‌పల్లిలో బాత్ రూములు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, జాల యాదమ్మ, సుకన్య, రుక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల అజయ్ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అం దచేసి మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలంటూ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిన విధంగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలుకూరి శ్యామ్, శ్రీకాంత్, నవీన్, శంకర్, అక్షయ్‌కుమార్, భిక్షపతి, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన కుంచం శివ జేఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా 211వ ర్యాంక్, ఓబీసీ కేటగిరిలో 24వ ర్యాంక్‌తో బాంబే ఐఐటీలో సీటు సాధించడం పట్ల జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సీహెచ్‌ఆర్ ఫౌండేషన్ తరుపు శివనుశాలువాతో ఘనంగా సన్మానించి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని శివకు ఉన్న చదువు పట్ల మమకారాన్ని గుర్తింత ఇంతవరకు ప్రోత్సహించిన బందువులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ పాదూరి సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ దుండిగల యాదమ్మశ్రీనివాస, గార్లపాటి సతీష్‌రెడ్డి, నాగేందర్, ఆంజనేయులు, అంజయ్య, రవి, ఎల్లయ్య, గోపి, శేఖర్‌రెడ్డి, పద్మాకర్‌రెడ్డి, నాగేందర్‌బాబు, ఉపేందర్, అశోక్, హనుమంతు, సత్యం, వెంకన్న, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** నార్కట్ పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేదని ఔరవాణి వెల్లంలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు పంచడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వంలో జోక్యం జరుగుతుందని డబల్ బెడ్రూమ్ ఇల్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలలో ఇంటింటికి సరఫరా జరగటంలో నిర్లక్ష్యం ఉందని వెంటనే మిషన్ భగీరథ నీళ్లు ఇంటింటికీ సరఫరా చేయాలని కోరారు. పక్క రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం పెన్షన్లు వెంటనే అమలు చేశారని మన కాడ కూడా పింఛన్లు డబల్ చేసి కొత్త పెన్షన్లు కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు రేషన్ కార్డులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రేషన్ కార్డులు కూడా మంజూరు చేయాలని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలో గృహ జ్యోతి పథకం 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందరికీ అమలు జరగట్లేదని అధికారులు ఎంపీడీవో ఆఫీస్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరగా అమలు కావట్లేదని అన్నారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ చేయకుండా సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, మండల కమిటీ సభ్యులు దండు రవి, అర్థం శ్రీను, ఐతరాజు నరసింహ, యాదగిరిరెడ్డి, దండు నాగరాజు, యాదమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భోజనం,పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలోని పేదలకు, వృద్ధులకు, యాచకులకు విశ్వాస పరిచర్య ప్రార్థన బృందం ఆధ్వర్యంలో సామాజిక వేత్త ధీరావత్ హన్యానాయక్ భోజనం, పండ్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులకు, వృద్ధులను, వితంతువులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రమాబాయి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలి : జూలకంటి




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** సమస్యలపై బలమైన ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌వీ గార్డెన్‌లో నియోజకవర్గ పార్టీ సభ్యుల రాజకీయ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా ప్రజల బతుకులు మారడం లేదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా సమస్యలు పెరిగిపోతున్నాయని అన్నారు. సమస్యల పరిష్కారానికై గ్రామ, మండల,జిల్లా స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్తూ వాటిని నిర్వీర్యం చేస్తుందన్నారు. దేశ సంపదను కాపాడుకోవడానికి, ప్రజా సంక్షేమం కోసం ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మిరియం వెంకటేశ్వర్లు, డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మంగారెడ్డి, రొండి శ్రీను, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, గాదె పద్మ, గోవర్ధని, పగిడోజు రామ్మూర్తి, సైదులు పాల్గొన్నారు.

## బీసీలకు సముచిత స్థానం కల్పించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** త్వరలో జరగనున్న తెలంగాణ ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు అన్యాయం జరుగుతుందని ప్రత్యేక రాష్ట్రంతోనే బీసీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి రాష్ట్రం సాధించుకున్నా ఫలాలు మాత్రం అందలేదన్నారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు తగ్గించి బీసీలను చిన్న చూపు చూసిందన్నారు. బీసీలను పార్టీలు ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయే తప్పా వారి సంక్షేమానికి కృషి చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో బీసీలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మురళీ, రాజు, నరేష్, గంగాధర్, హరి, ఉపేందర్ పాల్గొన్నారు.

## పాలసంఘం ఛైర్మన్‌గా పాండు ఎన్నిక



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో మంగళవారం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం నూతన కమిటి ఎన్నికలను నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా కస్తూరి పాండు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన డైరెక్టర్లుగా రాంపల్లి గణేష్‌ని, ఉడుత లక్ష్మీ ని ఎలక్షన్ అధికారి పి.సోమన్న ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డును సందర్శించి ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలో చెత్తను సేకరించే మున్సిపల్ వాహనాలు సరిగా రావడం లేదని ప్రజల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం డంపింగ్‌యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాహనాల రిజిస్టర్‌ను పరిశీలించి మాట్లాడారు. ప్రతి వాహనం రీడింగ్ కూడా ప్రతి రోజు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. డంపింగ్‌యార్డులో పనులు సరిగా చేయడం లేదని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని డంపింగ్‌యార్డు ఇన్‌చార్జిని ఆదేశించారు. సిబ్బంది ఎవరి ఒత్తిళ్లకు లోనవకుండా నిజాయితీగా పనిచేయాలన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. డంపింగ్‌యార్డుకు వెళ్లే వాహనాలకు దారి సరిగా లేకపోవడంతో మున్సిపల్ కమీషనర్‌కు ఫోన్ చేసి చెత్తను డోజర్లకు సరిచేసి దారిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## కనీస మద్దతు ధర గ్యారంటీ చట్టం అమలు చేయాలి




**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రైతులకు కనీస మద్దతు గ్యారెంటీ చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిలు డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలి నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్న పదేండ్ల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను అవలంభించిందన్నారు. దానికి వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో పో రాడ డంతో దిగి వచ్చిన మోడి ప్రభుత్వం రైతులకు హామిలను ఇచ్చిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతోపాటు రైతులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తి వేయాలన్నారు.ప్రభుత్వం రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయడంతోపాటు రైతులకు, కౌలు రైతులకు రైతుభరోసా పథకాన్ని వర్తింప చేయాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, పరుశురాములు, వినోద్ నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రొండి శ్రీను, వరలక్ష్మి, చౌగాని సీతారాములు, గాదె పద్మ, గోవర్ధని, పగిడోజు రామ్మూర్తి, జటంగి సైదులు పాల్గొన్నారు.

# జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్‌కు సన్మానం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూని వర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్‌కు బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఆద్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు మాట్లాడుతూ ర్యాకల శ్రీనివాస్ ప్రజాసేవ చేయడం వలన తన సేవలను గుర్తించి ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మాజీ సింగల్విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, నాయకులు కేశపట్నం రమేష్, కంచి మల్లయ్య, సందెల సుధాకర్, సిల్వేరు ఏసు, పుట్ట వీరేశ్, చుక్కల శంకర్ యాదవ్, రాంపల్లి నాగేశ్, నక్కల చిరంజీవి, సురేష్, కుతాడి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి పరామర్శ

**ప్రజాపక్షం/ఆలేరు:**



ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బండి రాజు బుధవారం ఉదయం రోజులాగే తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో మధ్యలోకి రాగానే కాలుజారి కింద పడటంతో తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లి చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారు వెంబడిపోరాటహక్కులసమితిసభ్యులు పాల్గొన్నారు.

## పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం వేయాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు సుధగాని సత్యరాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు మండలంలోని రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఎంఎస్‌పి లోపభూష్టంగా ఉన్నాయని మోడీ ప్రభుత్వం రైతులను మోసం చేసింది అని, స్వామి నదన్ సిఫారసుల ప్రకారం ఉత్పత్తి ధరకు అదనంగా 50 శాతం కలిపి ధరలు నిర్ణయించాలని మోడీ ప్రభుత్వం ప్రకటించిన పంటల కనీసం మద్దతు ధరలు రైతన్న మోసం చేసిందని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం ప్రతి రైతుకి అందించి రైతులకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పిక్క గణేష్, దుపటి వెంకటేష్, నల్లమాస తులసయ్య, భాస్కర్, జాన్, మార్క్, రాములు, లక్ష్మి , రాములమ్మ, పాల్గొన్నారు.

## కెసిఆర్,కెటిఆర్‌లను కలిసిన జెడ్‌పి చైర్మన్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి తన ఐదు సంవత్సరాల పాలన పూర్తి కావస్తున్న సందర్భంగా మంగళవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును జెడ్పి చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే బిఆర్ఎస్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావుని కూడా జెడ్పిచైర్మన్ కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఎంఎల్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ చెరువుకు మరమ్మతులు చేపట్టాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు పిట్టల అశోక్



**ప్రజాపక్షం/భువనగిరి :** బీబీనగర్ పెద్ద చెరువు అలుగులు కింది భాగంలో గత సంవత్సరం పెద్ద బుంగపడగా నేటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడం శోచనీయమని బిజెపి రాష్ట్ర నాయకులు పిట్టల అశోక్ అన్నారు. పెద్ద చెరువుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా పరిపాలన అధికారి జగన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సర కాలంగా బీబీనగర్ ప్రజలు వివిధ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వారు వాపోయారు. మరమ్మతులు చేపట్టకపోతే అలుగు కొట్టుకపోయే ప్రమాదం ఉందని, నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతుందని వారు హెచ్చరించారు. తక్షణమే కలెక్టర్ కలుగజేసుకొని అత్యవసర పనుల కింద నిధులు మంజూరు చేసి చెరువుకు తగిన మరమ్మతులు చేయించగలరని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వంగరి పరాంశం, ముత్తోజు అశోక్ చారి తదితనేలే పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షాం/మోత్కూరు:** మోత్కూర్ మండల తహిషిల్దార్ కార్యాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరుబాటలో భాగంగా మంగళవారం మోత్కూర్ మండల తహసీల్దార్‌కి, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, పైళ్ల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వివిధ పనులపై ప్రజలు కార్యాలయానికి వచ్చి గంటలకొద్ది నిరీక్షిస్తూన్నా, అధికారులు సమయానికి కార్యాలయానికి రాకపోడంతో, ప్రజలు ఇబ్బదులకు గురౌతున్నారని అన్నారు. సకాలంలో విధులకు హాజరై, అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేయాల్సిన ఉన్నా, అదేది పట్టించుకోకుండా, ఇష్టరాజ్యంగా రావడం మూలంగా, చదువుకునే పిల్లలు , ప్రజలు, గంటల తరబడి కార్యాయం ముందు నిరీక్షిస్తున్నారని అన్నారు. అధికారులు సమయానికి విధులకు హాజరై ఎందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చెయ్యాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమిటి యాదయ్య, కందుకూరి నర్సింహా, మాంద్ర చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక విద్యా వలంటీర్‌లను నియమించాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** డిఎస్సి నియామకాలు జరుగు వరకు పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల్లో తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించి, బదిలీ కాబడిన సెకండరీ గ్రేడ్ టీచర్లందరినీ రిలీవ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్ట రమేష్ ఒక ప్రాంతంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తేదీ 30 జూన్ 2024న పూర్తి కావడిన సెకండరీ గ్రేడ్ టీచర్ ఉపాధ్యాయులను రిలీవ్ చేయు సందర్భంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బదిలీ కాబడిన సీనియర్ ఉపాధ్యాయులను రిలీవ్ చేసి, జూనియర్ ఉపాధ్యాయుల స్థానంలో మరొక ఉపాధ్యాయుడు వచ్చువరకు రిలీవ్ చేయకపోవడం వలన తదుపరి పాఠశాలలో సర్వీసును నష్టపోతారని, కావున బదిలీ కాబడిన ఉపాధ్యాయులను అందరిని రిలీవ్ చేసి డీఎస్సీ నియామకాలు జరుగు వరకు అవసరమైన స్థానాలలో తాత్కాలికంగా విద్యా వాలంటీలను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి కరుణాకర్, జిల్లా కార్యదర్శి కొనతం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఎలిమినేటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి బాలికల వసతి గృహాన్ని నిర్మించాల వినతి



**ప్రజాపక్షం/రామన్నపేట:** మండల కేంద్రంలో గతంలో ఎస్సీ బాలికల వసతి గృహం శిధిలావస్థకు చేరడంతో 2019లో ప్రభుత్వ ఆదేశానుసారం వసతి గృహాన్ని శ్రీ హిందూ కళాశాల అద్దె భవనంలో మార్చడం జరిగిందని వసతి గృహ వార్డెన్ రాజాలు తెలిపారు. అద్దె భవనంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆమె సోమవారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందచేశార. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు అరకొర భవనంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులను గుర్తించి త్వరితగతిన భవనాన్ని నిర్మించాలని ఆమె కోరారు.

## గట్టుసింగారం బస్సు పునరుద్ధరణ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలంలోని గట్టుసింగారం బస్సు ఉదయం, సాయంత్రం పునరుద్ధరణ చేయడంతో గట్టుసింగారం, మానాయికుంట, అడ్డగూడూరు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే లక్ష్మీ దేవికాల్వ, జానకిపురం, వెల్దేవి గ్రామాలకు ఉదయం, సాయంత్రం, పల్లెవెలుగు బస్సులను పునరుద్ధరణ చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పాఠశాలలకు, కళాశాలకు వెల్లాలంటే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు బస్సులులేని మారుమూల గ్రామాలకు బస్సులు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని బీజేవైఎం నాయకులుడిమాండ్ చేశారు. మంగళవారం భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో నిరుద్యోగుల పలు సమస్యలను తీర్చాలని కోరుతూ తాహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. యువమోర్చా అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 1:100 ప్రకారం మెయిన్ ఎగ్జామ్‌కి అభ్యర్థుల అర్హతను పెంచాలని, గ్రూప్ 2,3 పోస్టులను పెంచి నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోలనుకొండ ప్రభాకర్, గంగపురం శ్రవణ కుమార్, వంగూరి సిద్ధు, ఇట్టమోని బాలు, చిలువేరు నరేందర్, మహేష్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని పూజలు



**ప్రజాపక్షం/ఆలేరు :** ప్రజల హృదయాలను గెలిచి ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని యువజన నాయకులు గుల్లెన శివాజీ అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ బీసీ నాయకులు ప్రజాసేవ కొరకు ఎమ్మెల్యేగా గెలిచి ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ప్రజల మన్నన పొందిన బీర్లకు మంత్రి పదవి రావాలని పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శరత్, శివాజీ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవించినంత కాలం ప్రజల కోసం విప్లవం

**ప్రజాపక్షం/ఆలేరు :** జీవించినంత కాలం ప్రజల కోసం విప్లవం కోసమే జీవితాన్ని అంకితం చేసి పోరాడిన వ్యక్తి కామ్రేడ్ కోలా శంకర్ అని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో కామ్రేడ్ కోలా శంకర్ 34 వర్ధంతి సభ నిర్వహించగా సమావేశాలకు హాజరై ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీత, పాకాల సరిత, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు బాబు, ఇక్కిరి కుమార్, కొముురయ్య, శ్రీకాంత్, నరేష్, మల్లేష్, నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి, అంజయ్య, వెంకటేష్, పరమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోయిన సెల్‌ఫోన్‌లు అప్పగింత



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : సెల్‌ఫోన్ పొగొట్టుకున్న బాధితులకు తమ ఫోన్‌లను గుర్తించి వారికి అందజేసినట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. మం గళ వారం భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు సెల్‌ఫోన్‌లను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని హన్మపురం గ్రామానికి చెందిన సోమ మహేష్ గత నెల 18న ఆకుతోట బావితండకి చెందిన కేతవాత్ రాజ్ కుమార్, రాజాపేట మండలం బేగంపేట్ గ్రామానికి చెంధీన నీల బాలకృష్ణ తమ మొబైల్ ఫోన్‌లు పోవడంతో భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో పిర్యాధు చేశారు. కేసు నమోదు చేసుకుని మొబైల్స్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఐఎంఈఐ నంబర్స్ ఆధారంగా అట్టి మొబైల్ ఆచూకి కనిపెట్టినట్లు తెలిపారు. మంగళవారం బాధితుడికి అతని మొబైల్ ని భువనగిరి రూరల్ పోలీసులు అప్పగించారు. ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన భువనగిరి క్రైమ్ కానిస్టేబుళ్ జి.చెన్నకేశవులును భువనగిరి రూరల్ ఎస్ఐ వి.సంతోష్ కుమార్ అభినందిచారు.

## పాత ఇనుప సామాను కొనుగోలు కేంద్రాన్ని తొలగించాలి



ప్రజాపక్షం/మోత్కూర్ : మోత్కూర్ పురపాలక పరిధిలోని నార్కట్పల్లి రోడ్డులో బార్ వెనకాల వున్న పాత ఇనుము ప్లాస్టిక్ కొనుగోలు కేంద్రాన్ని ఇండ్ల మధ్య నుంచి తరలించాలని కాలనీ వసూలు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ కొనుగోలు కేంద్రాన్ని ఇక్కడ ఇళ్ల మధ్యన నిర్వహిస్తున్నారని అన్నారు. దీని నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దుర్వాసన వస్తున్నదని, ఇండ్ల మధ్య ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగాయని, ఇండ్లలోకి విషపురుగులు వస్తున్నాయని అన్నారు. ప్లాస్టిక్ సామాను ఇష్టానుసారంగా వేయడంతో వర్షం నీరు నిలువ ఉండి వాటి వల్ల దోమలు పెరిగి రోగాలు ప్రబలుతున్నాయన్నారు. విషపురుగులు ఇండ్లలోకి రావడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇళ్ల మధ్యన ఉన్న పాత ఇనుము కొనుగోలు కేంద్రాన్ని గ్రామానికి దూరంగా తరలించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో యశ్వంత్, మహేష్, చంద్రశేఖర్, మధు హరిబాబు, లోకేష్, కిరణ్మయి, అరుణ, సురేష్ , సందీప్ తదితరులు వున్నారు.

## పంటల కనీస మద్దతు ధరల కోసం చట్టం చేయాలి

ప్రజాపక్షం/మోత్కూర్ : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చెయ్యాలని, రైతు సంఘం మండల అధ్యక్షులు పాటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ మండల రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహిషిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రకటించిన పంటల కనీస మద్దతు ధరలు వెంటనే సవరించి ప్రకటించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 14 రకాల పంటలకు ఉత్పత్తి ఖర్చుకు 50శాతం కలిపి నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రైతు భరోసా ఎకరానికి రూ.7500 వెంటనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పైళ్ల రాంరెడ్డి, మాంద్ర చంద్రయ్య, పసునూరి చంద్రరెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భువనగిరి పట్టణ కేంద్రంలో బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్దా నిరుద్యోగ ధర్నా నిర్వహించారు. నిరుద్యోగ ధర్నా చేస్తుండగా ఎదురుగా జిల్లా పరిషత్ కార్యాలయంలోకి నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వచ్చాడని తెలుసుకున్న యువ మోర్చా కార్యకర్తలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అడ్డుకోవడానికి ప్రయత్నించారు. తీన్మార్ మల్లన్న జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోకి వెళ్లడంతో కార్యాలను లోపటికి వెళ్లడానికి ప్రయత్నించిన కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు సమయంలో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాటలు జరిగాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిరుద్యోగ సమస్యలపై మాట్లాడాలని జిల్లా పరిషత్ కార్యాలయంలో భారీ నినాదలు చేశారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతిపత్రం అంద జేశారు. కొంత మంది కార్యకర్తలపై కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం భువనగిరి పట్టణ అధ్యక్షులు కనుకుంట్ల రమేష్, బీజేవైఎం నాయకులు కొలిచెలిమ మల్లికార్జున్, మంగు నరసింహారావు, కందారి శ్రీధర్, నరేష్, కడారి కృష్ణ, కొత్త మహేందర్, రావుల సంతోష్, బోడ స్వామి, నరాల రమేష్, ముత్యాల సాయికిరణ్, మర్రి శివకుమార్, సంక బూడి సాయి, దాత్రక్ రోహిత్, బాలరాజు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బిజెపి నాయకులు నల్ల నర్సింగరావు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను ఘొరవ్ చేయడం సరికాదు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : తీన్మార్ మల్లన్నను గెరవ్ చెయ్యడం కాదని, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఘొరవ్ చేయాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు గెరావ్ చేయడానికి తీ వ్రంగా ఖండిస్తూ భువనగిరి పట్టణ యువజన కాం గ్రెస్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగులను యువకులను విద్యార్థులను మోసగించినందుకే మెజార్టీ లేని ప్రభుత్వంగా ఎన్డీఏ భాగపక్షాలతో కేంద్ర ప్రభుత్వాన్ని నడపడం నిరుద్యోగుల ఉసురు తగిలే పార్లమెంట్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి మెజార్టీ తగ్గడం నిదర్శనమని అలాగే నరేంద్ర మోడీ ప్రతిష్టాపకంగా వారణాసిలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలవడం అ తని ఓటమికే నిదర్శమన్నారు. ఈకార్యక్రమంలో పట్ట ణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్, కౌన్సిలర్లు ఈరపాక నరసింహా, కైరంకొండ వెంకటేష్ కోళ్ల గంగాధర్, చల్లగురుగుల రఘుబాబు మజార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా గిరీష్ కుమార్ గౌడ్, పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోమటి మత్స్యగిరి



ప్రజాపక్షం/మోత్కూర్ : తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కోమటి మత్స్యగిరిని నియమిస్తూ మంగళవారం తెలంగాణ గ్రంథాలయ వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముదుగంటి సుధాకర్ రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మోత్కూరు శాఖా గ్రంథాలయం డైరెక్టర్‌గా 7 సంవత్సరాలు, చైర్మన్‌గా 9 సంవత్సరాలుగా గ్రంథాలయ అభివృద్ధికి చేసిన కృషి, మోత్కూరు శాఖా గ్రంథాలయానికి దా తల సహకారం 13 వేల పుస్తకాలు సేకరించి, ఇతర గ్రంథాలయాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. తన కృషికి గుర్తింపుగా తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. పాఠకులకు అనుగుణంగా అదనపు హాల్ నిర్మాణానికి చేసిన కృషి అభినందనీయం అన్నారు. ఇంతటి బాధ్యతలు తనపై నమ్మకంతో పెట్టినందుకు కోపటి మచ్చ గిరి గ్రంథాలయ వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మాదగంటి సుధాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి



ప్రజాపక్షం/మోటకొండూరు : తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఆరు నెలలు దాటినా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించక పోవడం శోచనీయం అని టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం యువజన విభాగం ప్రదాన కార్యదర్శి జివికలపల్లి వెంకటేశ్ ఆరోపించారు. ఆయన మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ఎన్నికల మెనిపేస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. మెగా డిఎస్సి నిర్వహించి అర్హులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని వెంకటేశ్ కోరారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం పట్టణ అధ్యక్షులు బొట్ల మహేష్, మండల నాయకులు కొంపల్లి నరసింహ, వంగపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




ప్రజాపక్షం/రామన్నపేట: మండలంలోని సిరిపురం, ఇంద్రపాలనగరం జడ్పీ హై స్కూల్‌లోని విద్యా ర్థులకు యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జీవితం సందేశం పుస్తకాలను సోమవారం పంపిణి చేశారు. పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని దేశ సేవలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో కల్లెట్ల అరుణ్‌సాగర్, యాట మహేందర్, హరినాద్, ఉదయ్‌కిరణ్, గంజి వినయ్‌కుమార్, భూమిక, సంకీర్తిక, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: మున్సిపల్ పరిధిలో ఉన్న ఐదుగురు నిరుపేద చేనేత కా ర్మికులకు ఒక సంవత్సర కాలంలో ప్రభుత్వం ద్వా రా త్రిఫ్ట్ స్కీం పొదుపు పథకం కింద వచ్చే మొత్తాన్ని టిఆర్ ఫౌండేషన్ ద్వారా పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ జన్మదినం సందర్బంగా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. టిఆర్ యువసేన నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న చేనేత కార్మికులకు టిఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యా వైద్యం ఆరోగ్యంతో బాధపడే వారందరినీ ఆదుకొని ఆర్థిక సహా యం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చింత కింది రమేష్, పాలధి యాదగిరి, ముస్కూరి నర్సింహ, మంగళపల్లి రాజరమేష్, సీతా పాండు, కర్నాటి పురుషోత్తం,కడవేరు హనుమంతు, వలందాస్ ప్రవీణ్ ,బోగ నర్సింహ, ఆటిపాముల మహేందర్, కొంగరి దేవేందర్, వలందాస్ భాను, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ



ప్రజాపక్షం/బొమ్మలరామారం : మండలంలోని సోలిపేట తూముకుంట కంచల తండా గ్రామాలలో ఇటీవల అనారోగ్య కారణాలతో ప్రమాదవశాత్తు మరణించిన పలు పేద కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన పార్టీలకతీతంగా సేవ చేయడానికి ఆర్థిక సహాయం అందించడానికి తాను ముందు ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు హార్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు అమలుపై ప్రత్యేక సమావేశం



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక వ్యవసా య సహకార పరపతి సంఘం ఆవరణలో మంగళవారం రైతు బంధు అమలుపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ లింగాల బిక్షం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో 80శాతం ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్నారని వారికి ప్రభుత్వం ద్వారా అన్ని రకాల ఏర్పాట్లు చేయవలసిన బాద్యత ఉందని రైతుల అభిప్రాయం మేరకు రైతు బంధు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని అన్నారు. రైతులకు ప్రభుత్వం పది ఎకరాల వరకు రైతు బంధు ఇచ్చి వ్యవసాన్ని ప్రోత్సహించాలని అదే విధంగా బ్యాంక్లు అధికారులు రైతులకు అండగా ఉంటూ ఎటువంటి ఇబ్బందులకు రైతులను గురిచేయకుండా చూడాలని అన్నారు. కౌలుకు తీసుకున్న రైతుల వివరాల అగ్రికల్చర్ శాఖ ద్వారా సేకరించి వారికి కూడా రైతు బంధు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతుల అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి, మోత్కుర్ సహకార బ్యాంక్ సిబ్బంది నాగమణి, డైరెక్టర్లు విద్యాసాగర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, అంజయ్య, ఉప్పలయ్య, శ్రీను, వ్యవసాయ అధికారి లావణ్య, ఏఈవో క్రాంతి, ఆకాంక్ష, సీఈవో నాగయ్య, హనుమంతు, సోమన్న, మంగ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/గుండాల** : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగులను ఆదుకోవాలని భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వెంటనే మెగా డీఎస్సి నిర్వహించాలని, నిరుద్యోగు భృతి ఇవ్వాలని, గ్రూప్1, 2 పోస్టులను పెంచి పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి పింగిలి విజయ్‌భాస్కర్‌రెడ్డి, కాశి, వివాకర్ రెడ్డి, శ్రీకాంత్, మధు, సురేష్, శివ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**ప్రజాపక్షం/చింతపల్లి:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం చింతపల్లి మండల ప్రెస్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెస్ అసోసియేషన్ సభ్యులు బాలునాయకును శాలువతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నెరవేర్చుటకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ స్థలాలలో ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులతో పాటు వారి సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేయాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కరం కోసం పత్రికలు కృషి చేయాలన్నారు. పత్రికలు వాటి ఔచిత్యాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలని ఆయన ఆకాక్షించారు. తదనంతరం ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు బాలునాయక్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరి భవాని పవన్ కుమార్, జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతం సంజీవరెడ్డి, నాగభూషణం, ముచ్చర్ల గిరి, వైస్ ఎంపీపీ యాదగిరి, వెంకట నరసింహారెడ్డి, నరేందర్ రావు, జితేందర్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వింజమూరు రవి, కుంభం శ్వేత, కృష్ణ మాదిగ, ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకరానికి 15వేలు రైతుబంధు ఇవ్వాలి : గురిజ రామచంద్రం




**ప్రజాపక్షం/మునుగోడు** : చిన్న సన్న కారు రైతులకు ప్రతి ఎకరానికి 15వేలు రైతుబంధు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుబంధు పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు రైతు సంఘాల నాయకులు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పాల్గొని మాట్లాడుతూ పది ఎకరాలు ఉన్న రైతులు ధనికులుగారని, సన్న కారు చిన్న కారు రైతుల కిందికి వస్తారని ప్రభుత్వం పూర్తిగా గ్రామాలలో పూర్తిగా కిందిస్థాయి వ్యవసాయ అధికారులను ప్రతి గ్రామానికి పంపి రైతుల నుండి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలన్నారు. ఎన్ని ఎకరాలు ఉన్న రైతులకు రైతుబంధు, ఇతర ఇతర రైతులకు సంబంధించిన అవగాహన సదస్సులు పెట్టి పూర్తిగా ఆలోచించి రైతుల అభిప్రాయాలు ప్రజా సంఘాల అభిప్రాయాలు రైతుల నుంచి సలహాలు సూచనలు తీసుకోవాలని చూపించారు. ప్రభుత్వం ప్రతి ఒక రైతుకు 15 ఎకరాలకు భూమి ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వాలని అదేవిధంగా రైతులకు ఒకే పంట కాకుండా పంట మార్పిడి కోసం తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా రైతులకు వ్యవసాయ అధికారులు సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు.

## ఎంపిపిని సన్మానించిన ఎంపిడిఓ



**ప్రజాపక్షం/హాలియా** : నేటితో ముగియనున్న ఎంపిపిల పదవికాలాన్ని పురస్కరించుకొని హాలియా ఎంపిడిఓ సుజాత ఆధ్వర్యంలో ఎంపిపి పేర్ల సుమతి పురుషోత్తంను సన్మానించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి పేర్ల సుమతి పురుషోత్తంను ఎంపిడిఓ సుజాత, జెడ్‌పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, వైస్ ఎంపిపి మాలే అరుణలు ఆమెను సన్మానించారు. వారు మాట్లాడుతూ ఐదేళ్లపాటు మండలంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఎంపిపి సుమతి పురుషోత్తం ఎంతో చాకచక్యంగా వ్యవహరించి సమస్యల్ని పరిష్కరించడంలో సఫలమైనట్టు తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీత ఎంపిపి పేర్ల సుమతి పురుషోత్తం మాట్లాడుతూ ఐదేళ్లపాటు అన్ని రంగాలలో తనకు సహాయ సహకారాలు అందించిన అన్ని శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి** : రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం అధికారి ఆర్ఐ శ్యామ్ సుందర్‌రెడ్డికి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. భాజాపా యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్‌కుమార్ మాట్లాడుతూ గ్రూప్1 మెయిన్స్‌కు ఒక్క పోస్టుకు వంద మంది అభ్యర్థులను క్యాలిఫై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కేటాయించి, కానిస్టేబుల్ అభ్యర్థులకు జీవో 46 ద్వారా జరిగిన అన్యాయాన్ని న్యాయం చేయాలని కోరారు. డిఎస్సి పరీక్షలను ఆఫ్‌లైన్‌లో డిసెంబర్‌లో నిర్వహించాలని కోరారు. గ్రూప్2, గ్రూప్3, డిఎస్సిలలో పోస్టులను పెంచి పరీక్షలన్నింటిని డిసెంబర్‌లో ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ నెల్లికంటి గోపి, భూతరాజు లింగం, యువ మోర్చా నాయకులు బోడ కృష్ణ, అంజి, దేవేందర్, వెంకటేష్, ఉదయ్, శరత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లకు సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ డాక్టర్స్ డే ను ఆదివారం రాత్రి ఘనంగా ఎంఎన్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు.



ఈ సందర్భంగా మాజీ ఐఎంఏ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు మాట్లాడుతూ సమాజం మనని దేవుళ్ల తర్వాత దేవుళ్ళని ఆపదలో ఉన్న వారికి ప్రాణాలు పోసి పునర్జన్మను ఇస్తారని ఒక దృఢ నమ్మకంతో మన దగ్గరకు వస్తారని అలాంటి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మనందరం మన వృత్తి ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు. అందరి సహాయ సహకారం వలన అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ ప్రజలలోకి ఐఎంఏ ను తీసుకెళ్తూ రాష్ట్ర,కేంద్ర, డాక్టర్ అసోసియేషన్ లో నీలగిరి కీర్తిని ఎగరవేశామని తెలిపారు. డాక్టర్ వసంత కుమారి మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన క్యాన్సర్, ఎనీమియా కు సంబందించిన సమాజంలో ఉన్నటువంటి పేద ప్రజలకు ఉచితంగా క్యాంపులు నిర్వహించినామని భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మెడికల్ అసోసియేషన్ నీలగిరి అధ్యక్షురాలు డాక్టర్ జి అనిత రాణి అధ్యక్షత వహించగా డాక్టర్ గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, డాక్టర్ పి వి న్ మూర్తి, సింధూర డాక్టర్ గౌరీ శ్రీ ,డాక్టర్ లీలావతి,డాక్టర్ అరుంధతి పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ జిల్లా దేవరకొండ ఎంఎల్‌ఏ బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ డిమాండ్ చేశారు.



మంగళవారం పట్టణంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ముఖ్యుల సమావేశం జిల్లా అధ్యక్షుడు రుద్రాక్ష వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక ఇప్పటివరకు నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఆదివాసి గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దేవరకొండ నియోజకవర్గం శాసనసభ్యులు బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల విజయకుమార్, జిల్లా కోశాధికారి రుద్రాక్షి మురళి, రుద్రాక్ష ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/నిడమనూరు** : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్స వాన్ని ఈనెల 7న ఘనంగా నిర్వహించాలని ఎంఆర్ పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 7న వరంగల్‌లో నిర్వహించే మాదిగ ఆత్మగౌరవ కవాతు సన్నహాక సమావేశాన్ని మంగళవారం మండల పరిధి ముప్పారం గ్రామంలో మాదిగ, మాదిగ ఉపకులాల వారితో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ స్థాపించి 30 సంవత్సరలైన సందర్భంగా జూలై 7న వరంగల్‌లో మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహించడం జరుగుతుందని, వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు,జిల్లా పెద్దులు మాదిగ, ఆలంపల్లి శంకర్ మాదిగ,మాతంగి గణేష్, జిల్లా కృష్ణ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి సాయిలు,ముడి పరుశరాములు,ఆలంపల్లి కృష్ణ పాల్గొన్నారు.

# వర్గీకరణ సాధనకై వంగపల్లి దీక్షను విజయవంతం చేద్దాం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎస్‌సిల వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండా జాప్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర వైఖరికి నిరసనగా ఏంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 7న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ చేపట్టబోయే దీక్షను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ మాదిగ పిలుపునిచ్చారు. నల్లగొండ పట్టణంలోని ఎన్‌జి కళాశాల ఆవరణలో వంగపల్లి దీక్ష కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ మాదిగలకు ఎస్‌సి ఏబిసిడి వర్గీకరణ ద్వారానే విద్యా, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు లభిస్తాయని జస్టిస్ రామ చంద్రరాజు కమిషన్ మాదిగ స్థితి గతులను అధ్యయనం చేసి వర్గీకరణకు అనుకూలంగా నివేదిక ఇవ్వడంతో ఆనాడు 2000 నుండి 2004 వరకు నాలుగు సంవత్సరాలు వర్గీకరణ అమలు కావడం వల్ల దాదాపుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇరవై రెండు వేల మంది మాదిగలు ఉద్యోగ అవకాశాలు పొందారని గుర్తు చేశారు.రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతు ఇస్తాం అని మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటూ మభ్యపెడుతూ 30 ఏండ్ల వర్గీకరణ అంశం మాదిగల్లో రాచపుండు మానకుండా చేశారని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టాలని జూలై 7 న హైదరాబాద్‌లో జరిగే దీక్షకు నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఇందిరాపార్క్ తరలి వెళ్ళి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మొండి కత్తి అశోక్, ఉట్కూరి మోహన్, హరి,కిరణ్ , కుందూరు శ్రావణ్ , రాకేశ్, మహేశ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నిడమనూరు :** గత ఐదు సంవత్సరాలుగా మునుగోడు మండలంలో ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలుగా మునుగోడు మండల ప్రజలకు సేవలు అందించి తమ పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి, జెడ్‌పిటిసి,ఎంపిటిసిలకు శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు గడిచిన ఐదు సంవత్సరాల అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల మట్టి ఆక్రమ రవాణాను అరికట్టాలి



**ప్రజాపక్ష/చింతపల్లి :** అనుమతుల ముసుగులో అడ్డగోలుగా సామార్థ్యానికి మించి టిప్పర్ల ద్వారా మట్టిని అక్రమ రవాణా చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం నసర్లపల్లి గ్రామస్తులు నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై నిరసర వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్ల మట్టిని తరలిస్తున్న టిప్పర్లను వారు అడ్డుకున్నారు. మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామస్తులు టిప్పర్ల ద్వారా అనుమతులకు మించి, సామర్థ్యానికి మించి నల్ల మట్టిని రవాణా చేయడం వల్ల మట్టిపెల్లలు జారిపడి ప్రయాణికులు ప్రమాదానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. నల్ల మట్టిని తరలించే జాతీయ రహదారి వెంట దారి పొడుగునా మట్టి పెల్లలు పడి ఉండడంతో ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నల్లమట్టి అక్రమ రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రముఖ వైద్యులు విజయ మోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన పుట్టినరోజు వేడుకల సందర్భంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేసే సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మున్సిపల్ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## పదవులు ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/చందంపేట :** నల్గొండ జిల్లా చందంపేట మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఎంపిపి పార్వతి చందునాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి ప్రజా పరిషత్ సర్వసభ్య సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలు నాయక్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో త్రాగు నీరు, విద్యుత్, విద్యా, వైద్యం, రవాణాకు సంబందించిన విభాగాలతో మాట్లాడారు. గ్రామాలలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టి గ్రామాలలోని పనులను చేయాలని గత ప్రభుత్వంలో ఎంపిటిసిలకు న్యాయం జరగని పరిస్థితి నెలకొందని చివరి సర్వసభ్య సమావేశం కావడంతో ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసిలతో కలిసి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్న ప్రజలకు అందుబాటులో ఉంది అధికారులతో పనులు చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మండల జెడ్పిటిసి బుజ్జి భావోద్వేనికి లోనయ్యారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, ఎంపిపి పార్వతి చందునాయక్, జెడ్పిటిసి బుజ్జిలచ్చిరాం, ఎంపిడివో లక్ష్మి , తహశీల్దార్ శ్రీనివాస్, వైస్ ఎంపిపి జాల ప్రేమలత, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బద్య, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



దేవరకొండ శానసభ్యులు బాలునాయక్

**ప్రజాపక్షం/చింతపల్లి :** ప్రజా ప్రతినిధుల స్థానంలో అధికారులదే బాధ్యతని అందుకోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చివరి సర్వసభ్య సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు కొండూరి భవాని పవన్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. అన్ని బలాల కంటే ప్రజాబలం గొప్పదని కాంగ్రెస్ పార్టీ ప్రజాబలంతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తుందని అన్నారు. విద్య, వైద్యం, ఎలక్ట్రానిక్, సాగునీరుపై అధికారులు తప్పకుండా దృష్టి సాధించాలి అన్నారు. గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం జరిగితే ప్రజల ను ఒడి వచ్చే ఫిర్యాదులకు స్పందించాలి, కానీ గతంలో మాదిరిగా ఫోన్ స్విచాఫ్ చేసుకుని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అవినీతికి తావు లేకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటిసి లకు ఇది చివరి సర్వసభ్య సమావేశం కావడంతో వారిని ఎంఎల్‌ఏ శాలువతో సత్కరించి, మెమోంటో లను అందజేశారు. మండల ఎంపీపీ కొండూరి భవాని పవన్‌కుమార్, జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, దొంతం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరజ్ ఖాన్, వైస్ ఎంపీపీ యాదిగౌడ్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, అంగిరేకుల గోవర్ధన్, ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండల్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి




**ప్రజాపక్షం/డిండి :** నల్గొండజిల్లా గుండ్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని మంగళవారం మోడల్ స్కూల్ ఎదుట విద్యార్థి సం ఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణలు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలతో చెల గాటం ఆడుతున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఉన్నతా ధికారులను కోరారు. విద్యార్థులతో పాటు సిబ్బందితో నిత్యం అసభ్య పదజాలంతో దూ షిస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్ కళాశాలలో గ్రూపులను ప్రోత్స హిస్తూ విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగిస్తూన్నారని అన్నారు. నిధులు దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలో ప్రత్యేక ంగా కొన్ని ఫీజులు పెట్టి వసూలు చేస్తూ విద్యార్థులను దోపిడి చేస్తున్నారని, అవినీతి అక్రమాలను ప్రశ్నించిన విద్యార్థులు, సిబ్బందిపై దాడులకు సైతం పాల్ప డుతున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల నిధులపై విద్యార్థుల ఫలితాలపై సమగ్ర విచారణ చేయించి విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యాధికారులను కోరారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బలముల ప్రేమ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, నాయకులు భాను, అరవింద్, వెంకటేష్, దేవేందర్, ఉదయ్, వెంకటేష్, అరుణ్, జగదీష్, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## బాలనాయక్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి : నర్రబాలు



**ప్రజాపక్షం/దేవరకొండ :** మారుమూల గిరిజన, వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జరగబోయే రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ లో దేవర కొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని టీపిసిసి సోషల్ మీడియా దేవరకొండ నియోజకవర్గ కో ఆర్డినేటర్ నర్ర బాలు మంగళశారం అధిష్టానాన్ని, సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అపార అనుభవం కలిగిన బాలునాయక్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పించి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పాటు పడాలని కోరారు. నేడు బాలునాయక్ జన్మదినం సందర్భంగా నర్ర బాలు ఎంఎల్‌ఏకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థినిలను మోడల్ హాస్టల్‌కి తరలించడం సరైంది కాదు

**ప్రజాపక్షం/వేములపల్లి :** కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థినిలను వేములపల్లి హాస్టల్లో చేర్పిం చాలనే ఆలోచన సరైంది కాదని ఎస్ఎఫ్ఐ వేములపల్లి మండల కార్యదర్శి సంపత్ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు.ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగ న్ మాట్లాడుతూ వేములపల్లి మోడల్ కాలేజ్ హాస్ట ల్‌లో పరిమితమైన అడ్మిషన్లతో సుమారు 100 మంది మాత్రమే ఉండగలగే ఈ హాస్టల్లో క స్తూర్బా గాంధీ హాస్టల్ మాడుగులపల్లి నుండి సుమారు 400 పైగా విద్యార్థులను చేర్పించడం అసౌకర్యం గా ఉంటుందని అన్నారు. ఇలాంటి దురాలోచనను వెనక్కి తీసుకోవాలని లేనియెడల విద్యార్థినిలకు న్యాయం జరి గేంతవరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సైదా నాయక్ , వేములపల్లి మండల నాయకులు వీరన్న, అనిల్, సుమన్, విద్యార్థిని విద్యార్థులు ప్రసన్న ఉన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు




**ప్రజాపక్షం/నూతనకల్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన విదానాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీలో పిల్లలకు పౌష్టికాహారం అందుతుందా.. లేదా అని ఆరాతీశారు. ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాల్లో తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్, వాటి వివరాలను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడివో సునీత, మండల విద్యాధికారి రాములు నాయక్, తదితరులు ఉన్నారు.